క్లుప్తంగా

కళ్ల కలకపై విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలి

గుండాల : కళ్ల కలకపై విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని భువనగిరి రీజనల్ అధికారి వసంత అన్నారు. గురువారం మండల కేంద్రంలోని బీసీ హాస్టల్‌ను ఆమె తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు ప్రతి నిత్యం చేతులను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. కళ్ల కలక వచ్చిన వారు అద్దాలు ధరించాలన్నారు. ప్రతి విద్యార్థికి వ్యక్తిగత పరిశుభ్రత అవసరమన్నారు. సంక్షేమ హాస్టల్ విద్యార్థులు ప్రభుత్వం కల్పిస్తున్న రాయితీలను సద్వినియోగం చేసుకుని చదువులో ముందుండాలని కోరారు. ఆమె వెంట వార్డెన్ కిరణ్‌కుమార్ తదితరులు ఉన్నారు.

బీజేపీతోనే అభివృద్ధి సాధ్యం

మోటకొండూర్: తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి బీజేపీతోనే సాధ్యమవుతుందని బీజేపీ రాష్ట్ర నాయకులు సుదగాని హరిశంకర్, పడాల శ్రీనివాస్ అన్నారు. గురువారం మండలంలోని తేర్యాల, దిలావర్‌పూర్, మాటూర్ గ్రామాల్లో ఇంటింటికీ బీజేపీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జోరుక ఎల్లేష్, బాలగాని ముత్యాలు, నగేష్, బద్రీ పాల్గొన్నారు.

కాందిశీకుల భూములను కాపాడాలి

చౌటుప్పల్ : మండల పరిధిలోని దండుమల్కాపురం గ్రామంలోని కాందిశీకుల భూములను కాపాడాలని బీఎస్పీ మునుగోడు నియోజకవర్గ ఇన్‌చార్జ్ అందోజు శంకరాచారి డిమాండ్ చేశారు. గురువారం బీఎస్పీ ఆధ్వర్యంలో ఆర్డీఓ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాందిశీకుల భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకుని పేద ప్రజలకు కేటాయించాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పల్లె లింగస్వామి, ఏర్పుల అర్జున్, కత్తుల పరమేష్, కత్తుల పద్మ, సుక్క లింగస్వామి, రమేష్, నర్సింహ, పారిజాత పాల్గొన్నారు.

పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలి

భువనగిరి : సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని టీఎస్‌సీపీఎస్‌ఈయూ జిల్లా అధ్యక్షుడు ఎస్ వెంకటరమణ అన్నారు. గురువారం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో ఈ నెల 12న హైదరాబాద్‌లో నిర్వహించే చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా కార్యదర్శి రవి, కోశాధికారి రవీందర్, నర్సింహ, రాంమోహన్, ప్రదీప్, పాపిరెడ్డి, మురళి, వెంకటేష్, శ్రీనివాస్ కుమార్, నర్సింహ రెడ్డి నరేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

మండల విద్యాధికారిని తొలగించాలని వినతి



ఎంపీడీఓకు వినతిపత్రం ఇస్తున్న టీఎస్‌యూటీఎఫ్ నాయకులు

మోత్కూరు : మోత్కూరు మండల విద్యాధికారిని బాధ్యతల నుంచి తొలగించాలని కోరుతూ టీఎస్‌యూటీఎఫ్ మండల శాఖ ఆధ్వర్యంలో గురువారం మండల పరిషత్ అభివృద్ధి అధికారి పి.మనోహర్‌రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ఎ.వెంకటాచారి మాట్లాడుతూ ప్రభుత్వ ఉత్తర్వులు లేకున్నా విద్యాధికారిగా విధులు నిర్వహిస్తూ అక్రమ డిప్యూటేషన్లు, పైరవీలు చేస్తూ నిజాయితీగా పని చేసే ఉపాధ్యాయులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో ఆసంఘం మండల శాఖ అధ్యక్షులు బందారపు దుర్గాప్రసాద్, ప్రధాన కార్యదర్శి అన్నారపు సత్తయ్య, జిల్లా కమిటీ సభ్యులు కె.మమత, తొర్ర ఉప్పలయ్య ఉన్నారు.

గోపాల మిత్రల సమస్యలు పరిష్కరించాలి

భువనగిరిటౌన్ : గోపాల మిత్రల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గోపాలమిత్ర సంఘం జిల్లా శాఖ ఆధ్వర్యంలో గురువారం కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పశుసంవర్ధక శాఖలో అవకాశం కల్పించాలన్నారు. ఇటీవల కాలంలో పశుసంవర్ధక శాఖలో గోపాల మిత్రలను కాకుండా ఇతరులకు శాశ్వత ప్రాతిపదికన ఉద్యోగాలు ఇవ్వడం పట్ల నిరసన వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు కంకల మల్లేశం, బాలరాజు, కొమురయ్య, సతీష్, శ్రీను, కుమారస్వామి, బాల్ నరసింహ, సురేష్, శ్రీనివాస్, నరసింహ, శ్రీను పాల్గొన్నారు.

చేనేత కార్మిక సంఘాలకు ఎన్నికలు నిర్వహించాలి

భూదాన్‌పోచంపల్లి : చేనేత కార్మిక సంఘాలకు ఎన్నికలు నిర్వహించాలని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి రాపోలు నర్సింహ అన్నారు. గురువారం పట్టణ కేంద్రంలో స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడారు. జియో ట్యాగింగ్ కల్గిన ప్రతిఒక్కరికీ సంక్షేమ పథకాలను అమలు చేయాలని కోరారు. సమావేశంలో దానయ్య, కృష్ణ, భారత ఆంజనేయులు పాల్గొన్నారు.

గొర్రెల యూనిట్లు పంపిణీ

సంస్థాన్ నారాయణపురం: మండలంలోని అల్లందేవిచెర్వులో గురువారం సబ్సిడీ గొర్రెల యూనిట్లను సర్పంచ్ సుర్వి యాదయ్య లబ్ధిదారులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నర్రి నర్సింహ, రమేష్, యాదయ్య, లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

దండిగా నిధులు.. కదలని పనులు

ఆలేరులో ముందుకు సాగని అభివృద్ధి పనులు

- మూడేళ్ల క్రితమే టీయూఎఫ్ఐడీసీ నిధులు రూ.20కోట్లు మంజూరు
- మొదలైన చోట మొక్కుబడిగా..
- ఏళ్లు గడుస్తున్నా అలసత్వమే
- సమస్యలతో పట్టణవాసులు సతమతం



డంపింగ్‌యార్డు లేక పెద్దవాగులో పోస్తున్న చెత్త



అసంపూర్తిగా ఉన్న సమీకృత మార్కెట్ భవన నిర్మాణం

ఆలేరురూరల్ : పట్టణాన్ని అందంగా, ఆహ్లాదకరంగా తీర్చిదిద్దడానికి తెలంగాణ అర్బన్ ఫైనాన్స్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (టీయూఎఫ్ఐడీసీ) నిధులతో చేపట్టిన పనులు ముందుకు సాగడం లేదు. నిధులు మంజూరై ఏళ్ల గడుస్తున్నా కొన్ని పనులను ఇంకా ప్రారంభించనే లేదు. 2019–2020లో రూ.20 కోట్లు టీయూఎఫ్ఐడీసీ విడుదల చేసింది. ఇవేకాకుండా స్పెషల్ గ్రాంట్స్ రూ.3.55 కోట్లు విడతల వారీగా మంజూరయ్యాయి.

టీయూఎఫ్ఐడీసీ నిధులతో చేపట్టిన పనులు

- సమీకృత మార్కెట్ నిర్మాణానికి 2022 మార్చిలో రూ.2 కోట్లు కేటాయించారు. పనులు ఇంకా మొదటి దశలోనే ఉన్నాయి.
- డంపింగ్ యార్డు కోసం రూ.11కోట్లు కేటాయించి ఏడాది గడిచినా ఇప్పటి వరకు స్థల సేకరణ చేయలేదు. ప్రస్తుతం పట్టణంలో సేకరించిన చెత్తను పెద్ద వాగుకు తరలిస్తున్నారు.
- కోటి రూపాయల వ్యయంతో చేపట్టిన శ్మశాన వాటిక అంసపూర్తిగా ఉంది.
- సెంట్రల్ లైటింగ్, మీడియన్, జంక్షన్, డివైడర్ నిర్మాణానికి రూ.1.20కోట్లు కేటాయించారు. 2021 సెప్టెంబర్‌లో ప్రభుత్వ విప్ గొంగిడి సునీత నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు సెంట్రల్ లైటింగ్ పూర్తికాగా డివైడర్, జంక్షన్ పనులను ప్రారంభించలేదు.
- రూ.25 లక్షల వ్యయంతో ప్రతిపాదించిన కూడళ్ల, ఫ్లై ఓవర్ సుందరీకరణ పనులు అటకెక్కాయి.
- రూ.3.55 కోట్లతో స్ట్రాం వాటర్ డ్రైయిన్ల(వర్షపు నీరు వెళ్లడానికి) నిర్మాణం చేపట్టారు. 2023 మేలో ప్రభుత్వ విప్ సునీత శంకుస్థాపన చేశారు. కేజెఎన్ ఫంక్షన్ హాల్ నుంచి 8 వార్డు పరిధి, 12 వార్డు కుమ్మరి వార్డు, ఈదులమ్మగుడి, రైల్వేట్రాక్, 6వ వార్డు బహదూర్‌పేటలో చేపట్టిన వాటర్ డ్రైయిన్ల పనులు మొదటి దశలోనే ఉన్నాయి.
- డ్రైయినేజీలు, సీసీ రోడ్లు కొన్ని చోట్ల పూర్తికాగా మరికొన్ని చోట్ల పెండింగ్‌లో ఉన్నాయి.

స్పెషల్ గ్రాంట్స్‌తో..

- రాష్ట్ర ప్రభుత్వం స్పెషల్ గ్రాంట్స్ కోటి రూపాయలతో చేపట్టిన మలశుద్ధి కేంద్రం (ఫికల్ స్లడ్జ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్) కోసం కోటి రూపాయలు కేటాయించగా శారాజీపేటలో స్థల సేకరణ చేశారు. ఇంతవరకు శంకుస్థాపన కూడా చేయలేదు.
- డంపింగ్ యార్డులో బయోమైనింగ్ అటకెక్కింది.
- 1, 5, 6, 8, 11, 12 వార్డుల్లో డ్రైయినేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉంది. చాలా గల్లీల్లో సీసీ రోడ్లు లేవు.

పనుల్లో వేగం పెంచుతాం

టీయూఎఫ్ఐడీసీ, స్పెషల్ గ్రాంట్స్‌తో మున్సిపాలిటీ పరిధిలో పలు అభివృద్ధి పనులు చేపట్టాం.వివిధ కారణాల వల్ల పనుల్లో కొంత జాప్యం జరుగుతోంది. ప్రధానంగా మలశుద్ధి కేంద్రం, డంపింగ్‌యార్డు, శ్మశానవాటికల నిర్మాణం త్వరితగతిన పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటాం. జంక్షన్ సుందరీకరణ పనులు కూడా వేగంగా పూర్తి చేస్తాం.

–పస్పురి శంకరయ్య, మున్సిపల్ చైర్మన్, ఆలేరు

బీఆర్‌ఎస్‌కు ప్రజలు అండగా నిలవాలి



పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పుతున్న ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

రామన్నపేట : ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న బీఆర్‌ఎస్‌కు ప్రజలు అండగా నిలవాలని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. గురువారం రామన్నపేటలో వివిధపార్టీలకు చెందిన యువకులు ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే గులాబీ కండువాలను కప్పి ఆహ్వానించారు. అనంతరం రామన్నపేటలో జరుగుతున్న చిట్యాల–భువనగిరిరోడ్డు విస్తరణ పనులను పరిశీలించి కాంట్రాక్టర్ అధికారులకు పలు సూచనలు చేశారు. పార్టీలో చేరిన వారిలో బాలగోని కల్యాణ్, ఎండీ ఆరీఫ్, బాసాని సతీష్, శేఖర్, మధు, చిన్నా, నాగరాజు, నర్సింగ్, మేడి చందు, పురం చందు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్ష, కార్యదర్శులు మందడి ఉదయ్‌రెడ్డి, పోచబోయిన మల్లేశం, సాయి, సంతోష్, ఎంపీటీసీలు సాయి, ఆమేర్ రమేష్, రాములు, ఇనాయతుల్లా, అస్లాంబేగ్ పాల్గొన్నారు.

దాతల సహకారాన్ని సద్వినియోగం చేసుకోవాలి



చౌటుప్పల్ : విద్యార్థులకు బస్‌పాస్‌లు ఇస్తున్న నార్కట్‌పల్లి డిపో మేనేజర్ వెంకటమ్మ

చౌటుప్పల్ : దాతల సహకారాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని నార్కట్‌పల్లి డిపో మేనేజర్ ఎం.వెంకటమ్మ అన్నారు. లక్కారం గ్రామంలోని మోడల్ స్కూల్ విద్యార్థులకు స్థానిక బాలాజీ షాపింగ్‌మాల్ సహకారంతో సమకూర్చిన ఉచిత బస్సుపాస్‌లను గురువారం ఆమె పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ కాసాని దీప, షాపింగ్ మాల్ నిర్వాహకుడు కృష్ణరాంచౌదరి, డిపో సూపర్‌వైజర్ సీహెచ్.ఎం.చారి, రామచంద్రం, రసూల్, యాదయ్య పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): విద్యార్థులు బస్‌పాస్‌లను సద్వినియోగం చేసుకోవాలని బీజేపీ మండల అధ్యక్షుడు తడిసిన మల్లారెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, సరస్వతి విద్యాలయానికి వివిధ గ్రామాల నుంచి వచ్చే 150 మంది విద్యార్థులకు ఉచితంగా బస్‌పాస్‌లను అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు గజరాజు కాశీనాథ్, బండారు సత్యనారాయణ, గుర్రం చైతన్య, ఎడ్ల అనిత, గాడిపెల్లి ఉదయ్‌కుమార్ పాల్గొన్నారు.

అధికారుల తీరుపై ఎమ్మెల్యే ఆగ్రహం



శిలాఫలకం లేని దిమ్మెను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కూసుకుంట్ల

చౌటుప్పల్ : అధికారిక కార్యక్రమం పట్ల అధికారులు వ్యవహరించిన తీరుపై ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అసహనం వ్యక్తం చేశారు. శిలాఫలకం పెట్టకుండా శంకుస్థాపనకు ఏర్పాట్లు చేయడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఘటన చౌటుప్పల్‌లో గురువారం చోటు చేసుకుంది. ఇటీవల మంజూరైన రూ.2 కోట్లతో 9వ వార్డు పరిధిలోని ఊర చెరువు సమీపంలో మోడల్ ధోబీఘాట్ నిర్మించాలని నిర్ణయించారు. గురువారం శంకుస్థాపనకు ఎమ్మెల్యే సమయం ఇచ్చారు. ప్రజాప్రతినిధులు, నాయకులతో కలిసి అక్కడికి చేరుకున్నారు. శిలాఫలకం లేకపోవడంతో మున్సిపల్ డీఈ, ఏఈని ప్రశ్నించారు. అన్ని ఏర్పాట్లు జరిగాకే శంకుస్థాపన చేస్తానని వెళ్లిపోయారు. శంకుస్థాపన చేయకుండానే పనులు ప్రారంభించడంతో కాంట్రాక్టర్‌పై మండిపడ్డారు. అనంతరం 09వ వార్డులో పూర్తయిన సీసీరోడ్లు, డ్రైనేజీలను గురువారం పరిశీలించారు. స్థానికులతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉప ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నింటిని అమలు చేస్తానన్నారు. మున్సిపాలిటీని అన్నిరంగాల్లో అభివృద్ధి చేస్తానన్నారు. అనంతరం ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన బాలగోని నగేష్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్, సింగిల్‌విండో చైర్మన్‌లు వెన్‌రెడ్డి రాజు, చింతల దామోదర్‌రెడ్డి, ముత్యాల ప్రభాకర్‌రెడ్డి, గిర్కటి నిరంజన్, మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం, మాజీ మార్కెట్ చైర్మన్ బొడ్డు శ్రీనివాస్‌రెడ్డి, ఎండీ.బాబాషరీఫ్, దండ హిమబిందుఅరుణ్, అరుణబాలకృష్ణ, సుల్తాన్ రాజు, తాడూరి శిరీషపరమేష్ పాల్గొన్నారు.

ప్రభుత్వరంగ సంస్థలను నిర్వీర్యం చేస్తున్న కేంద్రం



ఆర్డీఓ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న కార్మిక సంఘాల నాయకులు

భువనగిరి : కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వరంగ సంస్థలను నిర్వీర్యం చేస్తుందని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ఎండీ ఇమ్రాన్, ఐఎఫ్ టీయూ జిల్లా అధ్యక్షుడు గడ్డం నాగరాజులు విమర్శించారు. కేంద్ర ప్రభుత్వ మతోన్మాద, కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా గురువారం ఆర్డీఓ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికులకు నష్టం చేసే విధానాలను అవలంబిస్తూ కార్మిక వ్యతిరేకిగా మోదీ ప్రభుత్వం పాలన సాగిస్తుందన్నారు. మణిపూర్ అల్లర్లకు కేంద్రమే బాధ్యత వహించాలన్నారు. కార్యక్రమంలో నాయకులు మాయ కృష్ణ, సిల్వేర్ ఎల్లయ్య, సామల శోభన్‌బాబు, దాసరి లక్ష్మయ్య, భాస్కర్, పంజాల మురళి, బుస శ్రీశైలం పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అసత్య ఆరోపణలు చేయడం తగదు

యాదగిరిగుట్ట: దళితులకు అన్యాయం జరిగిందని ప్రశ్నించిన వారిపై అసత్య ఆరోపణలు చేయడం సరైంది కాదని ఎంపీపీ చీర శ్రీశైలం, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కానుగు బాలరాజుగౌడ్ అన్నారు. యాదగిరిగుట్ట కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల అయిలయ్యపై డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు కర్రె వెంకటయ్య చేసిన ఆరోపణలు నిరాధారణమైనవన్నారు. సమావేశంలో పట్టణ అధ్యక్షుడు భిక్షపతిగౌడ్, కౌన్సిలర్ ముక్కెర్ల మల్లేష్‌యాదవ్, సర్పంచ్ శంకర్, గణేష్, నర్సింహగౌడ్, శేఖర్, భరత్‌గౌడ్, ముక్కెర్ల వెంకటేష్ తదితరులున్నారు.

ధర్నాను జయప్రదం చేయాలి



కరపత్రం ఆవిష్కరిస్తున్న ఎండీ జహంగీర్

భువనగిరిటౌన్ : జిల్లాలో పెండింగ్‌లో సమస్యలపై సీపీఎం ఆధ్వర్యంలో ఆగస్టు 14న తహసీల్దార్ కార్యాలయం, 21న కలెక్టరేట్ ఎదుట నిర్వహించనున్న ధర్నాలను జయప్రదం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ఎండీ జహంగీర్ పిలుపునిచ్చారు. గురువారం సీపీఎం జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బస్వాపురం ప్రాజెక్టు పనులు ఎప్పటి వరకు పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. గంధమల్ల రిజర్వాయర్ ద్వారా ఆలేరు ప్రాంత ప్రజలకు సాగు, తాగునీరు అందిస్తామని చేసిన వాగ్ధానాన్ని విస్మరించారన్నారు. బునాదిగాని కాల్వ, ధర్మారెడ్డిపల్లి, పిల్లాయిపల్లి కాలువలు ఇంకా అసంపూర్తిగానే ఉన్నాయన్నారు. ఈ సమావేశంలో సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ, బట్టుపల్లి అనురాధ, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజ్, కల్లూరి మల్లేశం, మాయ కృష్ణ, గడ్డం వెంకటేష్ పాల్గొన్నారు.

హామీల అమలులో ప్రభుత్వం విఫలం



రాజాపేట : వాటర్ క్యాన్లను పంపిణీ చేస్తున్న బీర్ల అయిలయ్య

బొమ్మలరామారం : ఎన్నికల ముందు ఇచ్చిన హామీల అమలులో ప్రభుత్వం విఫలమైందని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల ఐలయ్య అన్నారు. గురువారం రాత్రి మండలంలోని కాండ్లకుంట తండాలో నిర్వహించిన పల్లెనిద్ర కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ముఖ్యమంత్రి కేసీఆర్‌కు మద్యం దుకాణాలపై ఉన్న శ్రద్ధ ప్రజా సంక్షేమంపై లేదని విమర్శించారు. గిరిజన తండాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు మౌలిక వసతులు కల్పన కోసమే పల్లె నిద్ర కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సింగర్తి మల్లేశం, మోకు మధుసూదన్ రెడ్డి, మండల మహిళా మహిళా పార్టీ అధ్యక్షురాలు సునీత, ఎంపీటీసీలు హేమంత్ రెడ్డి, శ్రీహరి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

బీర్ల ఫౌండేషన్ సేవలు విస్తరిస్తాం

రాజాపేట : బీర్ల ఫౌండేషన్ సేవలు విస్తరిస్తామని ఆ ఫౌండేషన్ చైర్మన్ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల అయిలయ్య అన్నారు. మండలంలోని కాల్వపల్లిలో బీర్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వాటర్‌ప్లాంట్‌ను గురువారం ప్రారంభించి వాటర్ క్యాన్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు నెమిల మహేందర్ గౌడ్, ఇంజ నరేష్, పాండు పాల్గొన్నారు.

గృహలక్ష్మి పథకం దరఖాస్తు గడువు పొడిగించాలి



భువనగిరిటౌన్ : వినతిపత్రం అందజేస్తున్న వైఎస్సార్‌టీపీ నాయకులు

భువనగిరి : గృహలక్ష్మి పథకం దరఖాస్తు గడువు పొడిగించాలని బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు లక్ష్మీనారాయణగౌడ్ డిమాండ్ చేశారు. గురువారం పట్టణంలోని రహదారి బంగ్లాలో ఏర్పాటు చేసిన ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రత్నపురం శ్రీశైలం, మున్సిపల్‌ఫ్లోలీడర్ మాయ దశరథ, బీజేపీ పట్టణ కమిటి అధ్యక్షుడు ఉమాశంకర్‌రావు, కార్యదర్శి భాస్కర్, తుమ్మల నగేష్, నాయకులు సంతోష్, వీరన్న , శిశ, జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.

తుర్కపల్లి: గృహలక్ష్మి పథకం దరఖాస్తు గడువు పొడిగించాలని బీజేపీ మండల అధ్యక్షుడు కొక్కొండ లక్ష్మీనారాయణ డిమాండ్ చేశారు. గురువారం బీజేపీ ఆధ్వర్యంలో తహసీల్దార్ గుగులోత్ దేశ్యా నాయక్ వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు ఆకుల సైదులు, శ్రీనివాస్, నరేందర్‌నాయక్, నర్సింహ నాయక్, రామచంద్రం, తరుణిశ్రీహరి, ఆంజయ్య, వెంకటేశం, అడివయ్య, రాజు పాల్గొన్నారు.

వైఎస్సార్‌టీపీ ఆధ్వర్యంలో వినతి

భువనగిరిటౌన్ : గృహలక్ష్మి పథకం దరఖాస్తు గడువును పొడిగించాలని డిమాండ్ చేస్తూ వైఎస్సార్‌టీపీ ఆధ్వర్యంలో గురువారం కలెక్టర్ కార్యాలయం ఇన్‌చార్జ్ పరిపాలన అధికారి నాగేశ్వర్ చారికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమం లో పార్టీ పట్టణ అధ్యక్షుడు సాయి నివాస్, మైనారిటీ సెల్ అధ్యక్షుడు వాహెద్ తదితరులు పాల్గొన్నారు.

బొమ్మలరామారం : గృహలక్ష్మి దరఖాస్తు గడువు పొడిగించాలని సీపీఐ మండల కార్యదర్శి అన్నెమైన వెంకటేష్ అన్నారు. గురువారం సీపీఐ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో జహంగీర్, శివ, భారతమ్మ, బ్రహ్మయ్య, జ్యోతి, జయమ్మ పాల్గొన్నారు.

ఆలేరురూరల్: గృహలక్ష్మి పథకం దరఖాస్తు గడువును పొడిగించాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు చెక్క వెంకటేష్ డిమాండ్ చేశారు. గురువారం పట్టణ కేంద్రంలోని సీపీఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. గృహలక్ష్మి పథకానికి గడువు మూడు రోజులే ఇవ్వడం దారుణమన్నారు.

గురుకుల పాఠశాలకు ఫ్యాన్లు బహూకరణ

భువనగిరి : పట్టణంలోని మైనార్టీ గురుకుల పాఠశాలకు ఇందూర్ ఇంజినీరింగ్ కళాశాలల చైర్మన్ ప్రదీప్‌రెడ్డి గురువారం 10 ఫ్యాన్లను బహూకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం మైనార్టీల విద్యా అభివృద్ధికి ఎంతో కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్లరేపాక గ్రామ రేపాక సందీప్‌రెడ్డి, మాజీ సర్పంచ్ మాద శంకర్‌గౌడ్, లింగరాజ్‌పల్లి సర్పంచ్ బోడ్డుపల్లి ఉమాదేవి కృష్ణ, జువ్వగాని సుమన్‌గౌడ్, బందారపు రవిశంకర్‌గౌడ్, సాయిగౌడ్ పాల్గొన్నారు.

రాబోయే ఎన్నికల్లో యువజన కాంగ్రెస్‌దే కీలక పాత్ర

చౌటుప్పల్ : రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపునకు యువజన కాంగ్రెస్‌దే కీలక పాత్ర ఉంటుందని ఆ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాల్వాయి స్రవంతి అన్నారు. యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ కార్యదర్శిగా నియమితులైన మండల పరిధిలోని పీపల్‌పహాడ్ గ్రామానికి చెందిన ఎర్ర గౌతమ్‌కుమార్‌కు గురువారం నియామకపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు మహంకాళి రాజేష్‌ఖన్నా, నాయకులు ఎండి.గౌస్‌ఖాన్, తాళ్ల రమేష్ ఉన్నారు.

కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేయాలి

తుర్కపల్లి: కాంగ్రెస్ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షురాలు బోరెడ్డి జ్యోతిఅయోధ్యరెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేశ్‌గౌడ్, సర్పంచ్ బిచ్చునాయక్, రాజేశ్‌నాయక్, కోట సురేశ్, హన్మంతరెడ్డి, రమేశ్‌నాయక్, సతీష్‌కుమార్, శ్రీనివాస్, జహంగీర్, బాలక్రిష్ణ పాల్గొన్నారు.

నేటినుంచి మహా రుద్రయాగం

ఆలేరురూరల్ : విశ్వ శాంతిని కోరుతూ మండలంలోని కొలనుపాక గ్రామంలో శ్రీ మాతాపితృ గోక్షేత్రంలో శుక్రవారం నుంచి మహారుద్రయాగం నిర్వహించనున్నట్లు గోక్షేత్రం అధ్యక్షులు బిజుమళ్ల బిందుమాధవ శర్మ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి జన్మదిన వేడుకలు



భువనగిరి : నందనం గ్రామంలో కేక్ కట్ చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

భువనగిరి : పట్టణ కేంద్రంలో భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి జన్మదిన వేడుకలను బీఆర్‌ఎస్ పట్టణకమిటీ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక సాయిబాబ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. జిల్లా కేంద్ర ఆస్పత్రిలో రోగులకు పండ్లను పంపిణీ చేశారు. అనంతరం నిర్వహించిన రక్తదాన శిబిరంలో 100మంది రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జడల అమరేందర్, జిల్లా రైతు సమన్వయ సమితి కన్వీనర్ కోల్పుల అమరేందర్, మున్సిపల్ చైర్మన్ ఆంజనేయులు, మార్కెట్ కమిటీ చైర్మన్ ఎడ్ల రాజేందర్‌రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ కిష్టయ్య, బీఆర్‌ఎస్ పట్టణ, మండల కమిటీల అధ్యక్ష, కార్యదర్శులు ఏవీ కిరణ్‌కుమార్, జనగాం పాండు, రచ్చ శ్రీనివాస్‌రెడ్డి, ప్రకాష్, కౌన్సిలర్లు అజీమోద్దీన్, జిట్టా వేణుగోపాల్ రెడ్డి, నాయకలు ఇట్టబోయిన గోపాల్, రమేష్, పాండు, రాజు, పద్మ, పావని, వనజ పాల్గొన్నారు. మండలంలోని నందనం గ్రామంలో నిర్వహించిన ఎమ్మెల్యే జన్మదిన వేడుకల్లో ఎంపీపీ నరాల నిర్మల వెంకటస్వామి యాదవ్, జెడ్పీటీసీ బీరు మల్లయ్య, పీఏసీఎస్ చైర్మన్ నోముల పరమేశ్వర్‌రెడ్డి, మండల కమిటీ అధ్యక్షుడు జనగాం పాండు, కస్తూరి పాండు, సర్పంచ్‌లు కడమంచి ప్రభాకర్, నాయకులు లక్ష్మీనారాయణ, జక్క రాఘవేందర్‌రెడ్డి, ర్యాకల శ్రీనివాస్, నర్సిరెడ్డి, యశీల్‌గౌడ్, నాగపురి కృష్ణ పాల్గొన్నారు. కూనూరు గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో బీఆర్‌ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు పాశం మహేష్, చీమలకొండూర్‌లో నిర్వహించిన వేడుకల్లో విశ్వజిత్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలో ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి జన్మదిన వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్‌ఎస్ నాయకులు కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మాడ్గుల ప్రభాకర్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ చిట్టిపోలు విజయలక్ష్మి, వైస్ఎంపీపీ పాక వెంకటేశ్, మున్సిపల్ వైస్ చైర్మన్ బాత్క లింగస్వామి, పీఏసీఎస్ చైర్మన్ కందాడి భూపాల్‌రెడ్డి, టీఆర్‌ఎస్ మండల పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు పాటి సుధాకర్‌రెడ్డి, చిల్వేరు బాలనర్సింహ, సీత వెంకటేశం, మల్లేశ్, సామ రవీందర్‌రెడ్డి, బత్తుల మాధవిశ్రీశైలం గౌడ్, ముత్యాల మహిపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

వలిగొండ : మండల కేంద్రంలో బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ నూతి రమేష్, సర్పంచ్ బోళ్ల లలితా శ్రీనివాస్, పనుమటి మమతా నరేందర్ రెడ్డి, పలుసం రమేష్, శివకాంత్ రెడ్డి, సాగర్ రెడ్డి, ఎమ్మె లింగ స్వామి, శ్రీనివాస్ ,చెరుకు శివ్వయ్య, కవిత , కొమురయ్య, పల్లెర్ల రాజు పాల్గొన్నారు.

చేనేత పథకాలపై అవగాహన కల్పించాలి



మాట్లాడుతున్న కర్నాటి ధనుంజయ్య

ఆత్మకూరు(ఎం): చేనేత పథకాలపై ప్రభుత్వాలు అవగాహన కల్పించాలని జాతీయ హ్యాండ్లూమ్ బోర్డు మాజీ సభ్యుడు కర్నాటి ధనుంజయ్య అన్నారు. మండలంలోని రహీంఖాన్‌పేటలో కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో 90 శాతం సబ్సిడీపై మంజూరైన చేతి మగ్గాలను గురువారం చేనేత కార్మికులకు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ దుంప వెంకటమ్మ, వీవర్స్ సర్వీస్ సెంటర్ అధికారి శ్రీనువాస్, జల్లి రాములు, చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పాశికంటి లక్ష్మీనర్సయ్య, నర్సయ్య, నర్సయ్య, బీ తడిసిన మల్లారెడ్డి, నాతి భిక్షపతి, బొట్టు అబ్బయ్య, మాజీ సర్పంచ్ జోగు పిచ్చమ్మ, మహేష్, ఉదయ్‌కుమార్ పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌లో పలువురి చేరిక



పార్టీలో చేరినవారితో కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని పిలాయిపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి తోట శ్రీనివాస్, గ్రామశాఖ అధ్యక్షుడు బీరెడ్డి సందీప్‌రెడ్డి, మండల కోర్‌కమిటీ సభ్యుడు బందెల ఆనంద్, లక్ష్మమ్మ, కంచర్ల గణేశ్, గౌతంరెడ్డితో పాటు 30 మంది గురువారం బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అందెల హరీష్, ఎంపీటీసీ బందారపు సుమలత లక్ష్మణ్‌గౌడ్, ప్యాట చంద్రశేఖర్, మాజీ ఎంపీటీసీ జ్యోతిలక్ష్మణ్, మహేశ్, దానయ్య, భాస్కర్, రాములు, శివాజీ, శశి పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

వలిగొండ : మండలంలోని ప్రొద్దటూరు గ్రామానికి చెందిన బత్తుల శ్రీనివాస్ బుధవారం తాటి చెట్టు పైనుంచి పడి మృతి చెందాడు. మృతుడి కుటుంబ సభ్యులను గురువారం కాంగ్రెస్ నియోజక వర్గ ఇన్‌చార్జ్ పంజాల రామాంజనేయులు గౌడ్ పరామర్శించి రూ. 10 వేలు అందజేశారు. అదేవిధంగా ఇటీవల మృతి చెందిన మల్లెపల్లి గ్రామానికి చెందిన సాదుల వెంకటయ్య కుటుంబానికి రూ.22వేల ఆర్థికసాయం అందజేశారు. ఆయా కార్యక్రమాల్లో పాశం సత్తి రెడ్డి, వెంకట్ రెడ్డి, రెడ్డి,వాకిటి అనంత రెడ్డి,కందాల రామకృష్ణ రెడ్డి, బడుగు సత్యనారాయణ, యుగందర్ రెడ్డి, ఎమ్మె లింగ స్వామి, రేగు కొమురయ్య,బుంగమట్ల సుధాకర్ పాల్గొన్నారు.

డీసీసీ అధ్యక్షుడికి సన్మానం

భువనగిరిటౌన్ : డీసీసీ అధ్యక్షుడిగా నియమితులైన అండెం సంజీవరెడ్డిని గురువారం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు చిక్కుల వెంకటేశం, పలువురు కాంగ్రెస్ నాయకులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి నుచ్చు నాగయ్య, మండల ప్రధాన కార్యదర్శి ఎడ్ల శ్రీనివాస్, కోట మహేందర్, పాశం శివానంద్ , విటల్ వెంకటేశం చుక్క స్వామి, చిన్నం శ్రీనివాస్, మచ్చ పాండు, రమేష్, వెంకటేశం, ఎర్ర మహేష్ పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): డీసీసీ అధ్యక్షుడిగా ఎన్నికైన అండెం సంజీవరెడ్డిని గురువారం కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, ఎంపీపీ తండ మంగమ్మశ్రీశైలం, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు యాస లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ జిల్లాల శేఖరరెడ్డి, జన్నాయికోడె నగేష్, అనంతరెడ్డి, మల్లేశం గౌడ్, హన్మంతు గౌడ్, ఉప్పలయ్య, పాపయ్య, శంకర్‌రెడ్డి పలువురు నాయ కులు పాల్గొన్నారు.

ఊట్ల పాండరికి నివాళి

గుండాల : కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, మోత్కూరు మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ ఊట్ల పాండరి మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని డీసీసీ అధ్యక్షుడు అండెం సంజీవరెడ్డి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల అయిలయ్య అన్నారు. గురువారం మండలంలోని బ్రాహ్మణపల్లిలో పాండరి మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఈరసరపు యాదగిరి గౌడ్, మాజీ జెడ్పీటీసీ యాదగిరి, భిక్షం, రాపోలు అశోక్ పాల్గొన్నారు.

ఆటో కార్మికుల నిరసన ర్యాలీ

యాదగిరిగుట్ట: యాదాద్రి కొండపైకి ఆటోలను అనుమతించాలని డిమాండ్ చేస్తూ గురువారం ఆటో కార్మికులు పట్టణంలో నిరసన ర్యాలీ నిర్వహించారు. ప్రభుత్వం, దేవస్థానం అధికారులు స్పందించి కొండపైకి ఆటోలను అనుమతించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ర్యాలీలో ఆటో కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

అసంఘటిత కార్మిక సంఘం చైర్మన్‌గా సయ్యద్ మహమూద్

యాదగిరిగుట్ట: కాంగ్రెస్ పార్టీ అసంఘటిత కార్మిక సంఘం చైర్మన్‌గా యాదగిరిగుట్ట పట్టణానికి చెందిన సయ్యద్ మహమూద్‌ను నియమిస్తూ గురువారం టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల అయిలయ్య నియామక పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో గుండు నర్సింహగౌడ్, కౌన్సిలర్ మల్లేష్‌యాదవ్, భిక్షపతి, సలాం, గుడ్ల నరేష్ పాల్గొన్నారు.